ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 14 | మే | 2024 | పేజీలు : 5



## పోలింగ్ ప్రశాంతంగా ముగియటం పట్ల కలెక్టర్ హర్షం

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 13, ప్రజాజ్యోతి*



పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి, నోటిఫికేషన్ ఏప్రిల్ 18 నాటి నుంచి మే 13 పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలియజేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# పార్లమెంట్ ఎన్నికలు... ప్రశాంతం

**మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలలో 66.83 శాతం పోలింగ్ నమోదు**

**అత్యధికంగా ఓటు హక్కు వినియోగించుకున్న మహిళలు, యువతులు**

**పలు చోట్ల ఓట్లు వేయమని బయట ఇచ్చిన గ్రామస్తులు**

**పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు**

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి



మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోని ఇల్లందు భద్రాచలం మణుగూరు ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభమైంది. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఓటర్లంతా ఉదయం నుంచే క్యూలైన్ లలో బారులు తీరారు. మధ్యాహ్నం అయ్యే సరికి ఓటింగ్ శాతం తగ్గిపోయింది. ఎక్కువ శాతం మహిళలు, యువతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఎండ తీవ్రతను లెక్కచేయకుండా వృద్ధులు, వికలాంగులు కూడా బాధ్యతగా ఓటు వేశారు. పినపాక నియోజకవర్గం లో 65. 91 శాతం, ఇల్లందు నియోజకవర్గంలో 69.11 శాతం, భద్రాచలం నియోజకవర్గం లో 64.72% పోలింగ్ నమోదయింది. మొత్తంగా మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 66.83% ఓటింగ్ నమోదయింది. జిల్లాలోని ఇల్లందు మండలంలోని లచ్చగూడెం పంచాయతీ, కొమ్ముగూడెం తండాలో సాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు ఓట్లు బహిష్కరించారు. అదేవిధంగా లక్ష్మీదేవి పల్లి మండలం గొల్లగూడెం, రేగళ్ల గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు ఓట్లు వేయమని అనడంతో అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి సమస్యను పరిష్కరించి ఓట్లు వేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఎప్పటికప్పుడు పరిస్థితులు తెలుసుకుంటూ జిల్లాలోని అనేక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సిఆర్పిఎఫ్ బలగాలు ఎలాంటి ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాయి.

















## పినపాక నియోజకవర్గంలో 65.91 పోలింగ్ నమోదు

**మణుగూరు, మే 13, ప్రజాజ్యోతి:**

పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ పినపాక నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఓటర్లు ఉదయం నుండే తమ ఓటు హక్కును ఉపయోగించు కునేందుకు క్యూ లైన్ లో బారులు తీరారు. మధ్యాహ్నం అయ్యే సరికి ఓటింగ్ శాతం తగ్గిపోయింది. ఎక్కువ శాతం మహిళలు, యువతులు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నియోజకవర్గంలోని మండలాల వ్యాప్తంగా నమోదైన ఓట్ల శాతం ఆళ్లపల్లి 77.57, గుండాల 76.62, కరకగూడెం 73.55, పినపాక 72.03, మణుగూరు 61.06, అశ్వాపురం 65.27 బూర్గంపాడు 61.85 శాతం ఓట్లు పోలయ్యాయి. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1 లక్ష 34 వేల 314 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 65.91 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.







## ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు



**జూలూరుపాడు, మే 13, ప్రజాజ్యోతి:**

ఉదయం నుండి ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ బూతు వద్దకు చేరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోలింగ్ కేంద్రాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల

**కొత్తగూడెం క్రైమ్, మే 13, ప్రజాజ్యోతి**



జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుటకు కాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సోమవారం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలన చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం వర్గ పరిధిలో జరుగుతున్న పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం చేతకొండ మహిళా పోలింగ్ స్టేషన్ ను సందర్శించి అక్కడ ఏర్పాట్లును పరిశీలించారు. సింగరేణి ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని నిశితంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాల్వంచ మండలం లోని సిల్ క్యాంపస్, నవభారత్ ఎదురుగా72వ పోలింగ్ కేంద్రంలోకలెక్టర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కడ ఓటర్లు ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన స్వీప్ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధిగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జగన్నాధపురం లో ల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సందర్శించారు. అక్కడ దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ఏర్పాటు చేసిన వాహనాలను పరిశీలించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## రోడ్ల కోసం ఓట్లు బహిష్కరణ

**-అధికారుల చొరవతో ఓటు వేసిన జనం**



**గుండాల, మే 13, ప్రజాజ్యోతి:**

తమ ఊరుకు రోడ్డు సౌకర్యం కల్పిస్తే గాని ఓటు వేయమని గ్రామస్తులు అంత ఏకతాటిగా బహిష్కరిస్తూ ఆందోళన చేపట్టడంతో అధికారుల చొరవతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. గుండాల మండలం పెద్దతోగు గ్రామానికి చెందిన 81 మంది ఓటర్లు గుండాలకు వచ్చి ఓటు వేయాల్సి ఉంది. తమ ఊరుకు రోడ్డు వేస్తేనే ఓట్లు వేస్తామని మొరాయిస్తూ సోమవారం రోడ్డుపై బఠాయించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ, సీఐ రవీందర్ పెద్దతోగు గ్రామానికి వెళ్లి గ్రామస్తులకు నచ్చజెప్పి గ్రామానికి రోడ్డు సౌకర్యం వచ్చిందని, ఫారెస్ట్ క్లియరెన్స్ లేనందువల్ల రోడ్డు పనులు ప్రారంభం కాలేదని, అధికారులతో మాట్లాడి రోడ్డు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**ములకలపల్లి, మే 13, ప్రజాజ్యోతి:**



సోమవారం నిర్వహించిన పార్లమెంటు ఎన్నికలు మండలం లో ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా 34 బూతులలో అధికారులు ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు చేశారు. ఎండలను దృష్టి లో ఉంచుకుని ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే బారులు తీరారు. మండలంలో అక్కడక్కడ ఇవిఎం లు మొరాయించడంతో పోలింగ్ కొంత మేర మందకొడిగా సాగింది. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు తన స్వగ్రామమైన తిమ్మంపేట లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. జగన్నదాపురంలో ఎన్నికల సరళిని కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలసి పరిశీలించారు. పోలింగ్ ముగిసే సరికి మండలంలో 89 శాతం నమోదైంది. అత్యధికంగా గండిగ్రోపోలు 28 బూత్ లో 92 శాతం పోలింగ్ నమోదవ్వగా , అత్యల్పంగా ములకలపల్లి బూత్ నెంబర్ 9 లో 72 శాతం ఓట్లు పోలయ్యాయి. పాల్వంచ డిఎస్పీ రమేష్ కుమార్ జగన్నాధపురం పోలింగ్ కేంద్రాన్నీ పరిశీలించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రాజామౌళి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎన్నికల కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు : ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, మే 13, ప్రజాజ్యోతి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులుకు, కార్యకర్తలు అభిమానులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు కి నిర్వహించిన కృషి అనిర్వచనీయమని పినపాక నియోజకవర్గం శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు, ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ గారి నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి ప్రచారం ముగిసే తేదీ నాటికి కాంగ్రెస్ శ్రేణులు పినపాక నియోజకవర్గం లోని గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలు కేంద్ర రాష్ట్రంలో ప్రవేశపెట్టిన 6 న్యాయాలు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసిన ఓటర్ మహాశయులకు దాదాపు నెల రోజులపాటు పైగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు





**బూర్గంపహాడ్, మే 13, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బూర్గంపాడు మండలంలోని 57 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. మండల వ్యాప్తంగా మొత్తం 49813 మంది ఓటర్లు కు గాను మహిళలు పురుషులతో కలిపి 30809 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మండల వ్యాప్తంగా 61.85 శాతం నమోదు అయింది. కాగా అత్యధిక పోలింగ్ శాతం 241 పోలింగ్ కేంద్రంలో 88.07 శాతం నమోదు కాగా అత్యాల్పంగా 200 పోలింగ్ కేంద్రం వద్ద 21. 79 శాతం నమోదయింది. ఉదయం7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసేందుకు సమయం ఉండడంతో నాలుగు గంటల తరువాత పలు పోలింగ్ కేంద్రాల్లో పదుల సంఖ్యలో ఓటర్లు వేచి ఉన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నాలుగు గంటల సమయం ముగిసిన తర్వాత ఓటర్లు ఓటు వేసేందుకు రావడంతో అధికారులు సమయం అయిపోయినది అని చెప్పడంతో చాలామంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోకుండానే వెనుతిరిగి వెళ్లిపోయారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో పోలింగ్ సమయం అయిపోయిన తర్వాత ఓటర్లు రావడంతో అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు. ప్రొసీడింగ్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో పిఓపిఓ తోపాటు ముగ్గురు ఓపివోలు సిబ్బంది పాల్గొన్నారు. వికలాంగు లకు, వృద్ధులకు వీల్ చైర్లు సహాయంతో తరలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉండటంతో. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై సుమన్ అదనపు ఎస్సై నాగబిక్షం ల ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదన బలగాలను ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. మండల కేంద్రంలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఇరు వర్గాల మధ్య స్వల్ప గర్షణ చోటుచేసుకుంది పోలీసులు కలగజేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఉదయం నుంచి అక్కడక్కడ చిన్నచిన్న సంఘటనలు జరిగినప్పటికీ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ లో ఓటర్లు పాల్గొన్నారు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## తమ ఓటు హక్కును వినియోగించుకున్న జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత దంపతులు

**బూర్గంపహాడ్, మే 13, ప్రజాజ్యోతి:**



బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో గల 221 బూత్ నెంబర్ లో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా తమ ఓటు హక్కును బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత రామ కొండారెడ్డి దంపతులు సోమవారం నాడు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిపృష్టంగా వర్ధిల్లాలి అంటే ఓటు హక్కు ను సద్వినియోగం చేయడం ప్రజలందరి కనీస కర్తవ్యం అని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ మహెూన్నతమైనది ఓటును సద్వినియోగ పరుచుకొని పౌరులుగా తమ బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం అనివార్యమైనది అన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతిరెడ్డి గోవింద్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మేడగం రామిరెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ పాలం దివాకర్ రెడ్డి, స్థానిక గ్రామస్తులు నల్లమోతు కృష్ణయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజ్జం శ్రీకాంత్ రెడ్డి యారం పున్నారెడ్డి ఉమ్మల రెడ్డి బాల శేఖర్ రెడ్డి దగ్గు శ్రీనివాస్ రెడ్డి దగ్గు రాజశేఖర్ రెడ్డి ఆవుల నాగార్జున రెడ్డి ఆవుల పవన్ కుమార్ రెడ్డి లోకి రెడ్డి వెంకట స్వాత్విక్ రెడ్డి (బన్ను) సోము నీరజ్ రెడ్డి పేరం సంజీవరెడ్డి చగర్ల మూడి జగదీష్ పలువురు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏఎస్పీ

**భద్రాచలం, మే 13, ప్రజాజ్యోతి**

భద్రాచలం సబ్ డివిజన్లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించారు. ఎప్పటికప్పుడు అక్కడ భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తూ పోలింగ్ సరళి గురించి అధికారులను అడిగి తెలుసుకోవడం జరుగుతుంది. చర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్ల మండలం దోసిల్లపల్లి పోలింగ్ బూత్ ల వద్ద బందోబస్త్ ను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో భద్రత బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని ఏఎస్పీ ఈ సందర్భంగా తెలియజేసారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలంతా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నిర్భయంగా పాల్గొంటున్నారని తెలిపారు. చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత



వాతావరణంలో పోలింగ్ జరుగుతుందని వెల్లడించారు.





## పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**బూర్గంపహాడ్, మే 13, ప్రజాజ్యోతి:**

ఉదయం ఏడు గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పోలింగ్ నకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పరిశీలించారు. కొత్తగూడెం సెయింట్ మేరీస్ స్కూల్, సింగరేణి హై స్కూల్,లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్, రామచంద్ర డిగ్రీ కళాశాల, పాల్వంచ లోని ఘట్టాయిగూడెం, ఇందిరానగర్ కాలనీ, పాల్వంచ రూరల్ మండలంలోని అంజనాపురం, బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర, రెడ్డిపాలెం మొదలగు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సిబ్బందిని అక్కడ ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలవబోతోంది




**జూలూరుపాడు, మే 13, ప్రజాజ్యోతి**

జూలూరుపాడు మండలం లోని వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ పరిశీలించారు. మండల పరిధిలోని జూలూరుపాడు , వెంగన్నపాలెం, కాకర్ల నర్సాపురం ,తోపాటు వివిధ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ,స్థానిక కార్యకర్తలతో మాటామంతి లో గ్రామంలోని ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించే ఎన్నికల కేంద్రాలకు తరలించాలి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. నూతనంగా ఓటు హక్కుపొందిన యువత సైతం హస్తానికి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి భారీ మెజార్టీతో కైవసం చేసుకోబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి , ఎంపీటీసీ మధుసూదన్ రావు, నవీనేని పుల్లారావు, మున్నా రంగారావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు , మోదుగు రామకృష్ణ, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో 70.55 శాతం పోలింగ్ నమోదు

**- అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే తగ్గిన పోలింగ్**

**- 2,25,097 ఓట్లకు 1,58,813 ఓట్లు పోల్**



**ఇల్లందు, మే 13, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఇల్లందు నియోజకవర్గంలో సోమవారం జరిగిన పోలింగ్ లో 70.55 శాతం ఓట్లు పోలయ్యాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 2,25,097 ఓట్లకు గానూ 1,58, 813 ఓట్లర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 80.54 శాతం పోలింగ్ తో 1,74,425 ఓట్లు పోల్ అయ్యాయి. దింతో అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో 9.99 శాతం ఓటింగ్ తగ్గింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రజలకు నచ్చజెప్పి ఓట్లు వేయించిన పోలీసులు



కొత్తగూడెం క్రైమ్, మే 13, ప్రజాజ్యోతి

కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామం, గొల్లగూడెం లోని ప్రజలు ఓటింగ్ నకు హాజరు కావడానికి నిరాకరిస్తున్నట్లు మీడియాలో వస్తున్న వార్తలను గమనించి వెంటనే ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ అక్కడికి చేరుకొని జిల్లా కలెక్టర్ దృష్టికి వారి సమస్యలను తీసుకెళ్లి గ్రామస్తులను ఓటింగులో పాల్గొనే విధంగా కృషి చేశారు. ఇట్టి విషయమై గ్రామస్తుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికై కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## జూలూరుపాడు మండలంలో పోలింగ్ ప్రశాంతం



జూలూరుపాడు, మే, 13 ప్రజాజ్యోతి

మండలంలో 36 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ బందోబస్తు నడుమ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఓటింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. వృద్ధులు, వికలాంగులు, సైతం ఎండలను లెక్కచేయకుండా ఓటు వేయడానికి అధికారులు ఏర్పాటు చేసిన వీల్ చైర్లలో పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఆయా పార్టీల రాజకీయ నాయకులు ఓటర్లను ఆటోలలో, ప్రత్యేక వాహనాలలో పోలింగ్ కేంద్రాల వద్దకు చేర్చారు. మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద హెల్త్ క్యాంపు నిర్వహించారు.

## టేకులపల్లి మండలంలో ప్రశాంతంగా పోలింగ్



టేకులపల్లి, మే 13, ప్రజాజ్యోతి:

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా టేకులపల్లి మండలంలో ప్రశాంత వాతావరణం పోలింగ్ ముగిసింది. సోమవారం టేకులపల్లి మండల వ్యాప్తంగా ఉన్న 44 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 41,183 మంది ఓట్లలలో పోలింగ్ ముగిచే సరికి 30,455 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 78.95శాతం నమోదు పోలింగ్ నమోదైంది. ఉదయం 7గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ నక్సల్స్ ప్రభావిత ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటలకు ముగిసింది. బేతంపూడి గ్రామంలో 153లో పోలింగ్ బూత్ లో విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో ఈవిఎం మొరాయించగా కొంత అంతరాయం ఏర్పడిన తర్వాత ఓటింగ్ ప్రారంభమైంది. బర్లగూడెం, జంగలపల్లి, మొట్లగూడెం గ్రామాల ప్రజలు 5 కిలో మీటర్ల దూరం ఉన్న కొప్పురాయి గ్రామ పంచాయితీ పరిధి ఓడ్డుగూడెం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 137వ పోలింగ్ బూత్ వచ్చి ఓటు వేసేందుకు చాలా ఇబ్బంది పడ్డారు. మొత్తం మీద మండలంలో 4గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

# ఏజెన్సీలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు





భద్రాచలం, మే 13, ప్రజా జ్యోతి.

రాష్ట్రంలో మావోయిస్టు ప్రాంతమైన భద్రాచలం ఏజెన్సీలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినవి. ఈ ఎన్నికలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో బాగంగా పోలీసులు సీసీ కెమెరాల ద్వారా డేగ కళ్లతో పర్యవేక్షిస్తూ, సుమరు 5 కిలోమీటర్ల వరకు మావోయిస్టుల కథలికలను వీక్షించగల బయోనక్లర్లను ఉపయోగించటమే గాక ,పారామిలాటిరి బలగాలను భారీ యెత్తున మోహరింప జేసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసాయ్. తెలంగాణ చత్తీష్గడ్ సరిహద్దు దండకారణ్యంలో మావోయిస్టుల మరియు కేంద్రబలగాల భీకర యుద్ధం



కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఎన్నికలను సమర్ధంగా నిర్వహించేందుకు అటవీ ప్రాంతంలోని కాలినడక దారితో పాటు ప్రతి రహదారిని, కల్వర్టులను క్షుణ్ణంగా బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. ఏజెన్సీలో ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీ చేస్తూ పోలీసులు వ్యూహాత్మకంగా పటిష్ట బందోబస్త్ నిర్వహించారు. భద్రాచలం డివిజన్లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో అత్యంత సమస్యాత్మక కేంద్రాలను పోలీసులు ముందుగానే ఆధీనంలోకి తీసుకుని సరిహద్దుల్లో కుంభింగ్ నిర్వహించారు. దండకారణ్యంలో జరుగుతున్న మావోయిస్టుల అలజడి కారణంగా ఎన్నికల నేపద్యంలో మావోయిస్టులు విధ్వంసాలకు పాల్పడుతారనే నిఘా వర్గాల సమాచారంతో అత్యంత మావోయిస్ట్ ప్రాబల్య ప్రాంతమైన ఉంజుపల్లి, తిప్పాపురం, పెద్దమిడిసిలరు, చిన్నమిడిసిలేరు పోలింగ్ కేంద్రాల వద్ద సిఆర్పిఎఫ్ బలగాలు మోహరించడంతో పాటు సమీప అడవుల్లో గ్రేహౌండ్స్ బలగాలు జల్లెడ పట్టదాటం తో సమశ్యాత్మక పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది. అత్యంత మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో అవంచనీయ సంఘటనలు జరగకుండా భద్రాచలం ఎ ఎస్ పి పారితోజ్ పంకజ్ ఆధ్వర్యం లో ప్రత్యేక పర్యవేక్షణ చెపట్టడంథో ప్రశాంతంగా ఎన్నికలు ముగిసి ,ఎన్నికల సమగ్రిని పోలిసుల భద్రతతో జిల్లా కేంద్రాలకు తరలించటంథో.. పోలీసులు ,అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఖమ్మంలో నామ విజయం ఖాయం

**జూన్ 4న తెలంగాణ గులాబీమయం అవుతుంది**

**తెలంగాణలో 12 నుంచి 14 సీట్లు బీఆర్ఎస్ కు రావడం తథ్యం**

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**



జూలూరుపాడు, మే 13, ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్రంలో కేవలం 5 నెలలలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఆదివారం పార్ల మెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ సరళిని పరిశీలించేందు కుగాను జూలూరుపాడు వచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ గృహం లో జరిగిన విలేకరుల సమావేశంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్ ఆర్ జె సి కృష్ణ తో కలిసి మాట్లాడారు. ఖమ్మంలో నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో కవిత విజయం ఖాయమని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన పార్టీ బీ ఆర్ఎస్ పార్టీ అన్నారు. కెసిఆర్ అయితేనే తెలంగాణకు శ్రీరామరక్ష అని తెలంగాణ గాడ్ ఫాదర్ గా కెసిఆర్ ఏ ఉండాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పతనం కావడానికి ఎక్కువ సమయం కూడా పట్టలేద న్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అనేక విధాలుగా ఆశ చూపించి అధికారంలోకి వచ్చి వారిని వంచించారు అన్నారు. తెలంగాణలో ముఖ్యమైన ఐదు కులాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించక పోవడంతో ఆయా సామాజిక వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమకేదో చేస్తుందని ఆశపడి అధికారంలో తీసుకువచ్చిన ప్రజలకు తమ నిజ వైఖరి త్వరితకాలంలోనే తేటతెల్లమవడం తో తిరిగి బీ ఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి కెసిఆర్ ని ముఖ్యమంత్రిని చేసేందుకు తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తు న్నారు అన్నారు. ఈ ఎన్నికలలో బీ ఆర్ఎస్ పార్టీ 12 నుండి 14 స్థానాలు గెలుచుకోవడం ఖాయమని ,జూన్ 4న తెలంగాణ రాష్ట్రం అంతా గులాబీమయం కావడం ఖాయమ న్నారు, అనంతరం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు చావా వెంకట రామారావు, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లంకి శేషయ్య, చాపలమడుగు రామ్మూర్తి, ఇల్లంగి తిరపతి తదితరులు ఉన్నారు.






# ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**ఇల్లందు, మే 13, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టేకులపల్లి మండలం కోయగూడెంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, దాస్ తండాలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ దంపతులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్–రమ దంపతులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు వారి వారి పోలింగ్ బూతులలో ఓటు వేశారు.











# సిబ్బంది కృషితో ఎన్నికలు విజయవంతం : ఆర్డీవో







**భద్రాచలం, మే 13, ప్రజాజ్యోతి.**

మహబూబాబాద్ భద్రాచలం నియోజకవర్గం లోని పార్లమెంటు ఎన్నికల ఓటర్ ప్రక్రియ సెక్టర్ల వారీగా అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరిగిందని, 64. 72 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 119- భద్రాచలం నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి/ఆర్డిఓ దామోదర్ రావు అన్నారు. సోమవారం భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ప్రక్రియ పూర్తికాగానే పోలింగ్ సామాగ్రి తీసుకొని వచ్చిన పోలింగ్ సిబ్బంది నుండి తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఆర్డీవో కార్యాలయం నుండి ఉదయం 5:30 గంటలకు ఏజెంట్లు సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి , 7 గంటలకు వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ పర్సంటేజ్ ను జిల్లా పోలింగ్ అధికారికి పంపించడం జరిగిందని అన్నారు. మారుమూల మండలాలైన చర్ల దుమ్ముగూడెం సెక్టార్లకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల పోలింగ్ ప్రక్రియ ముగియగానే ప్రత్యేక పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాల సెక్యూరిటీతో పోలింగ్ సామాగ్రిని ముందుగా తెప్పించుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి సెక్టార్ రూటులవారీగా పోలింగ్ స్టేషన్లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి రెండు బస్సుల చొప్పున కేటాయించి, 176 పోలింగ్ స్టేషన్లకు గాను 25 మంది సెక్టర్ అధికారులు, 120 మంది మైక్రో అబ్జర్వర్లు ,ప్రతి పోలింగ్ స్టేషన్కు పిఓలు, ఏపీవోలు, ఓపిఓలు మరియు రిజర్వ్గా పోలింగ్ సిబ్బందితో కలిపి 844 మందిని పంపడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సెక్టార్ల వారీగా తిరిగి పోలింగ్ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్లకు ఎండాకాలం ను దృష్టిలో పెట్టుకొని గ్లూకోస్ డిపాకెట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ప్రతి పోలింగ్ స్టేషన్ కు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్లలో కరెంటు, మంచినీటి సౌకర్యంతో పాటు సమయానికి టి, టిఫిన్ భోజనాలు పోలింగ్ స్టేషనులకు సరఫరా చేయడం జరిగిందని, పోలింగ్ స్టేషన్ల వారీగా నియమించబడ్డ సెక్టర్ అధికారులు వారి రూటులవారీగా పోలింగ్ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని,సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ అయిపోయే సమయంలో ఓటర్లు కొన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటు వేయడానికి లైన్ లో ఉండడంతో వారికి ప్రత్యేకంగా తయారు చేసిన స్లిప్పులను అందించి ఓటింగ్ ప్రక్రియ అయిపోగానే సామాన్లన్నీ జాగ్రత్తగా తీసుకొని భద్రత నడుమ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని, భద్రాచలం నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్లలో సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా లేని చోట, ప్రతి రెండు గంటలకు ఒకసారి అన్ని పోలింగ్ స్టేషన్ల నుండి సంబంధిత సెక్టరల్ అధికారులు పురుషులు, స్త్రీలు వేరువేరుగా పోలింగ్ సరళినీ ఏఆర్ఓకే తెలియజేయడం జరిగిందని అన్నారు. సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా లేని పోలింగ్ స్టేషన్ల నుండి ప్రత్యేకంగా సరఫరా చేసిన యాపుల ద్వారా పోలింగ్ సరళి తెలియ చేశారని ఆయన అన్నారు. సెక్టరల్ అధికారుల నుండి మొదలుకొని పి ఓ లు, ఏపీవోలు ,ఓపిఓలు మరియు పోలింగ్ స్టేషన్లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉండి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ జరిగే విధంగా కృషి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ,నయాబ్ తాసిల్దార్ ఎలక్షన్ మహిధర్, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి కోసం ఓట్లు బహిష్కరించిన గ్రామస్తులు

## -ఎమ్మెల్యే సూచనలతో ఓటు హక్కు వినియోగించుకున్న గ్రామస్తులు



**ఇల్లందు, మే 13, ప్రజాజ్యోతి:**

మండలంలోని లచ్చగూడెం పంచాయతీ కొమ్ముగూడెం తండాలో సాగునీటి కోసం సోమవారం గ్రామస్తులు ఓట్లను బహిష్కరించారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆ గ్రామస్తులతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడుతానని, గ్రామస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించడంతో వారు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా తమ గ్రామానికి కోటిలింగాల నుంచి నీటిని సరఫరా చేయాలని, అదేవిధంగా గ్రామంలో బోర్లను వేయించాలని కోరడం జరిగింది. కోటిలింగాల ఖమ్మం జిల్లా పరిధిలో ఉందని, అక్కడ అధికారులతో మాట్లాడుతానని, గ్రామంలో బోర్ల కోసం ఎన్నికల సమయంలో ఏమి మాట్లాడవద్దని, ఎన్నికలు ముగిసిన అనంతరం అధికార తో మాట్లాడు సమస్యను పరిష్కరిస్తానని సూచించారు. దింతో గ్రామస్తులందరూ కలిసి ఓట్లు వేయడం జరిగింది.